విశాలాంధ్ర



# పార్వతీపురం మన్యం

శనివారం 6, డిసెంబరు 2025

## బాధితులను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: షార్ట్ సర్క్యూట్ మూలంగా తీవ్ర నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పరామర్శించారు. మండలం వెంకంపేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జలుమూరు జనార్దన్ రావు ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాద మూలంగా ఆస్తి నష్టం తీవ్రంగా సంభవించింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు ఎమ్మెల్యేకు వివరించారు. బాధితులకు నగదు సాయమందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర, సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి తగు సాయం అందించి ఆదుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నుండి అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయమందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు ఉన్నారు.

## మండలంలో అన్ని పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు, తహశీల్దార్ ప్రసన్నకుమార్, పలువురు మండల అధికారులు తెలిపారు. సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి, నిడగల్లులో హెచ్‌ఎం ఎస్ ఎల్ పాత్రుడు, బూర్జలో హెచ్‌ఎం సాంబశివరావు, మరిపివలసలో విజయ లక్ష్మీ, వోలేటి తవిటినాయుడు, ఆర్ వెంకమ్మ పేటలో కాగాన వెంకటనాయుడు, గాదెలవలసలో మూడడ్ల శంకరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దాలినాయుడు, కేజీబీవీలో జొన్నాడ సంధ్య, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపాల్ రాజారావు, ఈశ్వరరావు, ప్రతిభ కళాశాలలో ప్రిన్సిపాల్ ధర్మరాజుల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్లను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కమిటీ చైర్మన్,సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సీతానగరం** : మండలంలోని నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంత రమాజ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. బడిద్వారా తల్లిదండ్రులు, సమాజరుణాన్ని తీర్చుకునే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఎలా చదువుకుంటున్నారో అన్న విషయాన్ని తల్లిదండ్రులు నేరుగా లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ఎల్ పాత్రుడు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**సీతంపేట /పార్వతీపురం** : భామిని మండలం,రెండురోజులు జరిగిన టీడీపీ సమన్వయ సమావేశం మరియు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్‌ని విజయవంతం చేసిన పాలకొండ నియోజకవర్గం నాయకులుకు, వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు, పోలీస్, రెవిన్యూ వివిధ శాఖల ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన పాలకొండ టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి.

## ముఖ్యమంత్రికి ప్రముఖులు ఘన స్వాగతం

విశాలాంధ్ర-భామిని/పార్వతీపురం/ సీతమ్మపేట : భామినిలోగల ఏపి మోడల్ స్కూల్లో జరిగే మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశంలో పాల్గొనడానికి శుక్రవారం విచ్చేసినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని హెలిపాడ్ వద్ద విశాఖ రేంజ్ డిఐజిగోపినాథ్ జట్టి, పార్వతీపురం మన్యం జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనస్వాగతం పలికారు.

**సీతంపేట/పార్వతీపురం** : జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. భామిని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతర అధికారులు, పలువురు నాయకులు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలను అందించారు.

విశాలాంధ్ర-భామిని/పార్వతీపురం : మన్యం జిల్లా భామినిలో పేరెంట్ టీచర్ స్టూడెంట్ మీటింగ్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తిరుగు ప్రయాణంలో హెలిపాడ్ వద్ద కలిసారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రస్తావించిన అంశాలను సావధానంగా విన్న చంద్రబాబు ఆయన్ను భుజంపై తట్టి శభాష్ అంటూ ప్రోత్సహించారు.

భామినిలో గల ఏపి మోడల్ స్కూల్ & కాలేజీ వేదికగా జరిగే మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, రాష్ట్ర ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ లను జిల్లాజాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, పాలకొండ, పార్వతీపురం సబ్ కలెక్టర్లు స్వప్నిల్ జగన్నాథ్, డాక్టర్ ఆర్ వైశాలిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనస్వాగతం పలికారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖులు

విశాలాంధ్ర-భామిని/పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ, ఇనార్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భేగా ఆయనను జిల్లా ఎస్పీ

మాధవ్ రెడ్డి బోకేను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

**పార్వతీపురం** : జిల్లాలో రెండు రోజుల అధికార పర్యటన కోసం విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర భామినిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు మెమెంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల ఎడ్యుకేషన్ ట్రాక్‌ను లీప్ యాప్ ద్వారా సులభతరంగా తెలుసుకోవచ్చు

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**



విశాలాంధ్ర-సీతంపేట/పార్వతీపురం : భామిని మండలం ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోడల్ స్కూల్లో అన్ని తరగతులు గదులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లీప్ యాప్ ద్వారా విద్యార్థుల యొక్క చదువు మార్కులు హాజరును తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సులభతరంగా తెలుసుకోవచ్చు అన్నారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ముస్తాబు అనేఅనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషమని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ?, ఎస్ పి డి శ్రీనివాసరావు, విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్, విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం** : భామనే మండలం ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్ సమావేశం అనంతరం విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో కలిపి సహపంతి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందని క్వాలిటీ బియ్యం సప్లై చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం జరుగుతుంది అన్నారు.

## సిఆర్‌టిల సర్వీస్‌లను రెగ్యులర్ చేయాలంటూ విద్యాశాఖ మంత్రికి వినతి

విశాలాంధ్ర-సీతంపేట/బామిని : గిరిజన సంక్షేమ ఆశ్రమ, జి పి ఎస్ పాఠశాలలో ప్రస్తుతం పనిచేస్తున్న 2025-26 విద్యాసంవత్సరంలో గల 1264 కాంట్రాక్టు (సిఆర్‌టి) ఉపాధ్యాయుల పోస్టులను డిఎస్‌సిలలో మినహాయించి 2014 కట్ ఆఫ్ తరువాత ఉన్న సి ఆర్ టి సర్వీస్‌లను రెగ్యులర్ చేయాలని కోరుతూ శుక్రవారం భామిని మోడల్ పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్ హాజరైన ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోపింటి కుమారి మాట్లాడుతూ 2014 వరకు పనిచేసిన 488 మంది సీఆర్టీలను మన ట్రైబల్ వెల్ఫర్ సిఆర్‌టిలుగా పనిచేస్తున్న టీచర్స్ ని రెగ్యులర్ చేయగా 12 64 మంది మిగిలిపోయి ట్రైబల్ వెల్ఫర్, జిపి ఎస్సి ఆర్‌టిలుగా విధులు నిర్వహిస్తున్నాం. కాంట్రాక్టు ఉద్యోగులుగా అన్ని అర్హతలతో ఉన్న తమకు రెగ్యులైజేషన్ చేసే అంశాన్ని పరిశీలించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి చిన్నయ్య, వలురౌతు దేవి, బి కుమారిలు పాల్గొన్నారు.

## క(ఇ)ష్టపడి చదివితే భవిష్యత్తులో సత్ఫలితాలు సాధిస్తారు : ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కలలను సహకారం చేయడానికి, వారి విద్యాభివృద్ధి మెరుగుపడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం పార్వతిపురం మున్సిపాలిటీలోగల కొత్తవలస కెపిఎం హైస్కూల్లో జరిగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన మెరుగు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఆనందదాయకం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని కూడా విద్యార్థులకు పెడుతుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అదే మాదిరి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అప్పుడే వారి నుంచి సతాలీతాలు వస్తాయని అన్నారు. రాబోయే పదవ తరగతి ఫలితాల్లో 100కి 100 శాతం సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

కష్టపడి, ఇష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తల్లిదండ్రులు పిల్లలకు హితబోధ పలకాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం సారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు బహుమతిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురి ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిల్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరజపాడు గదభవలసలో ఏనుగుల గుంపు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పరజపాడు పంచాయతీ పరజపాడు గదబ వలసకు సమీపంలో జగన్నాథ సాగరం చెరువులో ఏనుగుల గుంపు తిష్ట వేసాయి.అయితే గురువారం రాత్రి చింతలబెలగాం గ్రామం నుండి వస్తూ మార్గ మధ్యమంలో ఉన్న అరటి,వరి, వరి చేను కుప్పలను ధ్వంసం చేసాయి. అనంతరం గదబ వలసకు చేరుకున్న ఏనుగులు జగన్నాథ సాగరం లో తిష్ట వేసాయి.కాగా ప్రస్తుత పంట పొలాలకు వెళ్తున్న నేపథ్యంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయం గుప్పిట్లో ఉంటున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికందివచ్చిన పంట ఈ విదంగా పాడవడంతో ఏమి చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉంటున్నామని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏనుగుల గుంపును తరలించే ప్రయత్నం చేయాలని రైతులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి: సిడిపిఓ రేఖ వాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రికార్డుల ఎప్పటికప్పుడు పూర్తి చేసి పూర్తి సమాచారం కార్యకర్తల వద్ద ఉండాలని పార్వతీపురం ప్రాజెక్ట్ సిడిపిఓ జె.రేఖావాణి సూచించారు. శుక్రవారం ప్రాజెక్ట్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భేగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతో సువర? అవకాశం ఇచ్చిందని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. చిత్తశుద్ధిగా విధులు నిర్వహించి ప్రాజెక్టుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రధానంగా బాలింతలు, గర్భిణీలు ,చిన్నారులకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహార వివరాలు వాటి యొక్క ప్రాముఖ్యతను ప్రతి లబ్ధిదారుడికి తెలియాలని ఈ విషయంలో కార్యకర్తలు చిత్తశుద్ధిగా ఉండాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ప్రతిదీ కూడా లబ్ధిదారుడికి చేరాలని, ఈ విషయంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని పాలు గుడ్లు తదితర పౌష్టికాహార ప్యాకెట్లు యొక్క కాలపరిమితను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా ఇవ్వాలని అలాగే వారిని ఇంటికి చేర్పించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. శాఖ పరంగా ప్రభుత్వం ఇచ్చిన పలు యాప్‌ల పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్న ఆయా సూపర్వైజర్ల ద్వారా తెలుసుకొని అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశానికి ప్రాజెక్ట్ సూపర్వైజర్లతో పాటు కార్యకర్తలు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

## చెట్ల కిందే తల్లితండ్రులకు సమావేశం

**- పిటీఎం సమావేశానికి కనిపించని ఏర్పాట్లు**
**- పట్టించుకోని మండల విద్యాశాఖ**
**- ఏర్పాట్లు లేక తల్లిదండ్రుల అవస్థలు**

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఉపాధ్యాయతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీక కలయిక పిటియం సమావేశం అసౌకర్యాల నడుమ నిర్వహించారు. ఆహ్వానం మేరకు ఎంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులకు కనీసం ఆప్యాయంగా ఆహ్వానించిన వాడే కరువయ్యాడు. సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా పండగ వాతావరణంలో సందడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అధి క్షత్ర స్థాయిలో మాత్రం అమలు కాలేదని చెప్పాలి. మండల పరిధిలో గల ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలలో కూడా శుక్రవారం జరిగిన పిటిఎం సమావేశం మొక్కుబడిగా, తూతూ మంత్రంగా నిర్వహించారు తప్ప అసలు దీని యొక్క ఉద్దేశ్యాన్ని ఏ ఒక్కరు కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పలేదు. మండల పరిధిలో గల తాళ్ల బురిడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అయితే చెట్ల కింద సమావేశం నిర్వహించి, వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు చెట్ల నీడలో కూర్చోబెట్టారు. కనీసం తాగేందుకు నీరు గాని ఇటువంటి మర్యాదగాని చేయకుండా ఉపాధ్యాయులు మొండిగా వ్యవహరించారు. ఇది ఇలా ఉంటే కవిటి భద్రలో గల కేజీబీవీ పాఠశాలలో ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా ,తరగతి గదిలోనే కార్యక్రమాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఉన్నత పాఠశాలలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలో పరిస్థితి వర?నాతీతం. ఏ ఒక్క ప్రాథమిక పాఠశాలలో కూడా ముచ్చటకు కైనా పిటీఎం సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించలేదు కదా చివరకు ఫ్లెక్సీలు కూడా పెట్టలేదంటే సందేహం అక్కర్లేదు. మిగిలిన

కొన్నిచోట్ల కూతురు మంత్రంగా మొక్కుబడిగా జరిగిన తల్లితండ్రులతో ఆత్మీయ సమావేశం అసౌకర్యాల మధ్య అవమానాలు నడుమ జరిగిందని చెప్పాలి. పిల్లల సూచన మేరకు ఎంతో దూరం నుంచి వచ్చిన తల్లిదండ్రులకు కనీసం మంచినీరు భోజనం ఏర్పాటు చేయకపోవడం విచారకరం దీనిపై మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని వచ్చిన అతిథికి అతిథి మర్యాదలు చేయాల్సిన బాధ్యత పాఠశాల హెచ్‌ఎం పై ఉందని అన్నారు కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వపరంగా నిధులు కూడా వచ్చాయని వివరించారు. ప్రాథమిక పాఠశాల దశకు అయితే విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు చేశామని, వాటిని సక్రమంగా ఉపయోగించుకొని తల్లితండ్రులతో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఇదిలా ఉంటే మన్యం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికార యంత్రాంగం అటువైపుగా పయనించడంతో మండల స్థాయిలో జరిగిన పిటిఎం సమావేశం ఈ విధంగా అవమానాలు అసౌకర్యాల మధ్య ముగించేశారు.

## విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్....

**- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలగాలి**
**- మెగా పిటిఎమ్ లో మంత్రి సంధ్యారాణి**

విశాలాంధ్ర-సాలూరు : విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ లభిస్తుందని మంత్రి సంధ్యారాణి అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల,పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థులను, తల్లిదండ్రులను, గురువులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడం తల్లిదండ్రులు, గురువులు సమన్వయంతో సాధ్యపడుతుందన్నారు. విద్యార్థులు మొబైల్ వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. విద్యార్థులు ఏపని చేసిన ఖచ్చితంగా తల్లిదండ్రులకు చెప్పాకే చేయాలన్నారు.పిల్లల ఆరోగ్యం, చదువుపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా రుచికరమైన పోషకాహారం అందజేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం ద్వారా ప్రతీ విద్యార్థి తల్లికి 15000 నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేశామన్నారు.చేయి చేయి కలుపుదాం- పిల్లల బంగారు భవిష్యత్ కి బాటలు వేద్దాం-భావి భారతాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యాంశ పుస్తకాలు,స్టడీ మెటీరియల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ మాన్యువల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు డిఈఓ, ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక తెదేపా నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ధాన్యం తూనికలో 'గోలుమాల్'?

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రైతు నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యం తూనికలో అవకతవకలు జరుగుతున్నాయని, 40 కేజీల బస్తాకు బదులు 42 కేజీలు తూనిక వేస్తున్నారని, ఇదంతా మిల్లర్ల మాయాజాలమని దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని, నిబంధనల మేరకే ధాన్యంతో జరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో రైతు పండించిన ధాన్యం తూనిక విషయంలో 'గోలుమాల్' జరుగుతున్నాయిని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మండలంలోని ఏమ్మార్ నగరం, వెంకంపేట గ్రామాల రైతులతో ఆ పార్టీ నాయకులు శుక్రవారం మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భేగా వారు మాట్లాడుతూ రైతులకే గోనె (బస్తాలు) సంచులు కొనుక్కోమనటం సరికాదన్నారు. చేత డబ్బులు లేని రైతులు ఒక్క గోనె సంచి ఏడు నుండి ఏడున్నర రూపాయలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. అలాగే జీపిఎస్ ఉన్న వాహనాలని రైతులే తెచ్చుకొని ధాన్యాన్ని పంపించమనటం ఎంతవరకు

సమంజసం అన్నారు. సామాన్యమైన రైతు వాహనాలు వెతుకులాటలో ఇబ్బందులు పడుతున్నాడన్నారు. అలాగే వాహనాలు అద్దె కూడా రైతులే చెల్లించాలని చెప్పడం సరికాదన్నారు. మిల్లు వద్ద దింపుడు కూలీ కూడా రైతులే చెల్లించాలని బాధాకరమన్నారు. ఓవైపు పాలకులుఓవైపు పాలకులు అధికారులు, అధికారులు ధాన్యం ట్రాన్స్ పోర్ట్, గోనె సంచులు, దింపుట కూలీ అన్ని తామే చూస్తున్నామని ప్రకటనలు గుప్పించటమే తప్ప అమలులో సాధ్యం కావడం లేదని అన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే ట్రక్ షీట్ విషయంలో ఆలస్యాన్ని గుర్తించాలన్నారు. మిల్లర్ల నుండి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. 42 కిలోలు తూకం చేయటం అన్యాయమన్నారు. దీని వలన రైతులు 2 నుండి 4 కిలోలు నష్టపోతున్నారన్నారు. అలాగే జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఇవ్వాల్సిన మొత్తాన్ని చెల్లించాలన్నారు. క్రిస్టమస్, సంక్రాంతి దగ్గరలో ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అలాగే తుఫానులకు రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచి రైతులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా క్షేమాన్ని చూడాలన్నారు. కొనుగోలు విషయంలో ఏ సమస్య తలెత్తినా రైతులు దళారుల వైపు మొగ్గు చూపే అవకాశం ఉందన్నారు. దానివలన రైతు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి అధికారులు పర్యవేక్షణ పెంచి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఈనెల 11, 12 తేదీల్లో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశాలు

**సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ**

**విశాలాంధ్ర-పాడేరు/కొయ్యూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి కౌన్సిల్ సమావేశాలు ఈనెల 11,12వ తేదీన పాడేరులో నిర్వహిస్తున్నామని, సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టక సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర సమితి సభ్యులు బాలంపల్లి వెంకటరమణ హాజరవుతున్నారని. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గా ఆదివాసి ప్రాంతంలో భవిష్యత్తు పోరాటాలు పార్టీ నిర్మాణం తదితర అంశాలపై చర్చించనున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరవడ దేముదు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే విజయం మీదే...

**మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి**
**పాత పాడేరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్ టీచర్(పిటిఎం) సమావేశం**

**విశాలాంధ్ర-పాడేరు :** ఇష్టపడి చదివితే విజయం మీదే అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి అన్నారు. శుక్రవారం పాత పాడేరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ కన్యాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్(పిటిఎం) సమావేశనికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా స్థాయిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా ప్రతి విద్యార్థి అ అక్షరాస్యత, గణిత సామర్థ్యాలు సమకూర్చుకోవాలని అన్నారు. క్లిక్కర్ విధానం ద్వారా అభ్యసన స్థాయిని మెరుగుపరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రణాళికాలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతట పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహించడం జరిగిందని, విద్యార్థుల పురోగతితో పాటు విద్యా ప్రమాణాలు సమస్యలపై చర్చించేందుకు తల్లితండ్రులు ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు పూర్వ విద్యార్థులు దాతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇది కేవలం సమావేశం కాదు విద్యాభివృద్ధికి ఒక పండుగలా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెదేపా కార్యదర్శి సుబ్బారావు పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పాఠశాల చైర్మన్ కు మరి కొంతమందికి దుస్సాల్వలతో సన్మానించి పాఠశాల మరుగుదొడ్లు తదితర వాటి కొరకు ఆర్థిక సహాయం చేశారు. రాష్ట్ర పర్యటక సభ్యులు కిల్లు వెంకట రమేష్ నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోట్టగుల్లి సుబ్బారావు, సిపిఐ నాయకులు అమర్, చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఐడి కార్డులు, బెస్ట్ స్టూడెంట్స్‌కి గిఫ్ట్ అందజేశారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ కమిటీ ముఖ్య అతిథులకు సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**తహసిల్దార్ త్రివేణి**

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ :** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన జరుగుతుందని మండల తహసిల్దార్ త్రివేణి అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ డే కార్యక్రమానికి పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలలు నిలబడాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థి ప్రధానంగా చదువుపై ద ృష్టి సారించి వారే వారి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని చెప్పారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ప్రధానంగా పేరెంట్స్ డే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులు పాఠశాలల్లో ఏ విధంగా చదువుతున్నారన్న విషయాలు తెలుసుకోవడానికి ఈ సమావేశాలు ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ రాజు, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ, సీనియర్ నేత దన్నే రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ భవాని పాఠశాల చైర్మన్, విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

**రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్**

**విశాలాంధ్ర- రాజవొమ్మంగి:** రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఎస్సై శివకుమార్ మాట్లా దుతూ ప్రధానంగా 516 ఈ జాతీయ రహదారిపై యూత్ ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, వారితోపాటు రహదారిపై వెళ్లే వారు కూడా కొన్ని సందరాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ఫుట్‌పాత్‌పై వెళ్లే ప్రయాణికులకు అడ్డంగా వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌పై కుర్చీలు, బెంచీలు వేయడంతో రోడ్లపై వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని రేపటినుండి ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కొనసాగించే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఎస్సై శివకుమార్ తెలిపారు.

## మావోయిస్టుల కార్యకలాపాలకు తీవ్ర వ్యతిరేకత

**విద్యార్థుల సంఘాల గ్రామ ప్రజలు, విద్యార్థుల సంఘాల ధర్నా**

**విశాలాంధ్ర-చింతూరు :** చింతూరు గ్రామంలోని ప్రజలు, విద్యార్థి సంఘాలు, ఈ రోజు ఒక సంయుక్త ధర్నాను నిర్వహించి, ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు, బంద్ ప్రకటనల వల్ల కలిగే బాధలను వ్యతిరేకించారు. 'మావోయిస్టులు మాకు వద్దు' అనే నినాదం మధ్య జరిగిన ఈ నిరసనలో, స్థానికులు తమ ఆగ్రహాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు. ప్రజలు, విద్యార్థి నేతలు తమ విజ్ఞప్తిలో, "మావోయిస్టులు తమ స్వార్థపూరిత రాజకీయ లక్ష్యాల కోసం, మా ఏజెన్సీ ప్రాంతాన్ని అభివ ృద్ధికి అడ్డంగా ఉంచా రన్నారు . మావోయిస్టులు తరచూ ఏదో ఒక కారణం చూపిస్తూ బంద్ ప్రకటిస్తూ, ప్రజా రవాణాను పూర్తిగా స్తంభింప చేస్తున్నారని. దీనివల్ల సామాన్య జనులు, విద్యార్థులు, రోజువారీ కార్మికులు భయంతో, బాధతో జీవిస్తున్నారన్నారు. పాఠశాలు, వైద్యం, రోజుగారీ అవసరాల కోసం కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, "మావోయిస్టు కార్యకలాపాలకు బహిరంగ మద్దతు ఇవ్వడం, ఇటీవలి ఎన్కౌంటర్ స్థలానికి విచారణకు వెళ్లడం వంటి చర్యలు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అందుకే, ఇటీవల ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతానికి వెళ్తున్న ఓయుస్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) విద్యార్థులను, మేము -స్థానిక ప్రజలు, విద్యార్థి సంఘాలు-అడ్డుకున్నామని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏజెన్సీప్రాంత శాంతి భద్రతలకు, అభివ ృద్ధి ప్రక్రియకు భంగం కలిగిస్తాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా, మావోయిస్టు పార్టీ దిష్టి బొమ్మను తగలబెట్టి, వారి కార్యకలాపాల పట్ల తీవ్ర నిరసనను ప్రదర్శించారు. ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వాన్ని, రాష్ట్ర పోలీస్ దళాన్ని కోరారు, మావోయిస్టుల కార్యకలాపాలను నిర్ణయాత్మకంగా అరికట్టాలని, తద్వారా ప్రాంత ప్రజలు భయముకు లేకుండా, అభివ ృద్ధి మార్గంలో సురక్షితంగా నడవగలరని. చింతూరు గ్రామ ప్రజలు, ఈ ప్రాంతం శాంతియుతంగా, ప్రగతిశీలంగా ఉండాలని తమ కోరికను పునరుద్ఘాటించారు. ఈ ధర్నాకు స్థానిక గ్రామస్తులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**విశాలాంధ్ర బ్యూరో-పాడేరు/జి.మాడుగుల :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం లోని జరుగుతున్న జాతీయ రహదారి ఎన్ హెచ్ 516 ఈ నిర్మాణపనులు వేగవంతం చెయ్యాలని వైసిపి నాయకులు తేడబరికి సురేష్ కుమార్ కోరారు. నిర్మాణ పనులు జాప్యంతో రహదారి సరిగ్గా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. చిన్నపాటి వర్షానికి బురద మయం అవుతున్న రహదారి తో వాహనాలు వెళ్ళటానికి ఇబ్బందులు అవుతున్నాయని, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సహా జిల్లా యంత్రాంగం అంత సుమరుగా 10 నుంచి 20 కిలోమీటర్ల దూరం లోనే ఉన్నారని, అయినప్పటికీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు అంటే ఎందుకు చిన్న చూపు ఆదివాసీ ప్రజల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్నట్టు చెప్పారు. ఈ మధ్య కాలంలో వర్షాము పడితే నడవటానికి కూడ అనుకూలంగా లేదు బండి మీద వెళ్ళేవాళ్లకు రోడ్డు కనిపించడం లేదు ఈమధ్య కాలంలో ఏక్సిడెంట్ జరిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సందరాలే చూసామని గుర్తు చేశారు. మహిళా స్కూటర్ నడుపుతూ పడిపోయిన సందరాలే చూసాము, బండ్లు మట్టిలో ఆగిపోతే ప్రయాణికులకు గంటల సమయం పట్టి ఒక మహిళా ప్రసవవేదనతో అంబులెన్సు వెళ్తుండగా ఆదికూడ ఆగిపోయి అంబులెన్సు లోనే ప్రసవం జరిగిన సందరాలే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హై వే అధికారులను కాంట్రాక్టు లను పిలిపించి ఆదివాసీ ప్రజలకు ఆటంకం కలగకుండా పని పూర్తి అవ్విన చోట తారు రోడ్డు చేసి ఆదివాసీ ప్రజలకు మేలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్యారాస వెంకట గంగరాజు, మాజీ ఎంపీపీ జీ. మాడుగుల, మత్యారాస రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల గోదామును ప్రారంభించిన జమాల్ ఖాన్

**విశాలాంధ్ర-చింతూరు :** చింతూరు మండలంలోని తుమ్మల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గోదామును శుక్రవారం సొసైటీ ప్రెసిడెంట్ సరియం. చిట్టి బాబు, మండల తెలుగుదేశం అధ్యక్షులు, జెకె సిటీ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలతో తగు మోతాదులో ఎరువులు వాడి అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మెంబెర్ అనిగి చంద్రయ్య, మార్కెట్ కమిటీ మెంబెర్ పసుపులేటి సాల్మన్ రాజు, సొసైటీ సీఈఓ తుంగల లక్ష్మీ ప్రసన్న కుమార్, వివిఎ లక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దొంగిలించబడని ఆస్తి... విద్య

**మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య**

**విశాలాంధ్ర-చింతపల్లి :** మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయతకు అద్దం పడుతుందని జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కమిటీ చైర్మన్ లక్ష్మీ, వైస్ చైర్మన్ వేములపూడి పరమేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు. దొంగిలించబడని ఆస్తి విద్య అని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ..

**విశాలాంధ్ర-వి.ఆర్.పురం. :** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని కూటమి ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామపంచాయతీలో కోటి సంతకాల సేకరణ శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ప్రస్తుత ప్రభుత్వ నిర?యానికి వ్యతిరే కంగా ప్రజల్లోకి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని, వారన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వారన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్టి. ఐ. విభాగం జిల్లా అధ్యక్షులు బోడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలక ృష?, మండల నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు, చీమల కాంతారావు, మోడెమ్ నరేష్, ముత్యాల జయరాజు, సోడి చిరంజీవి, రేపు పోసి, రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు మాచర్ల రిషి, పెరుమల వేణు, మేడిపల్లి ముత్యాలరావు, పలివెల నాగేశ్వరరావు, మాచర్ల వెంగళరావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిపై అధికారులతో సమీక్ష

**విశాలాంధ్ర-వై.రామవరం :** మండలంలో పలు శాఖల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి పై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్, ఐహెచ్‌హెచ్ఎల్, ఉపాధి హామీ, వెలుగు, నీతి ఆయోగ్ తదితర అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో ప్రతీ వారం పురోగతి లేకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాపన్న దొర, నీతి ఆయోగ్ ఏబీఎఫ్ లవన్ రెడ్డి, పంచాయితీ అభివ ృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ అవసరం : ఎంఈఓ

**విశాలాంధ్ర-జి.మాడుగుల :** మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ బాబురావు పాల్గొని స్థానిక గురుకులం, ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జ్యోతిని వెలిగించి సమావేశాలను ప్రారంభించారు. విద్యార్థుల ప్రగతిపై నిరంతర దృష్టి అవసరం ఈ సందర్భంగా ఎంఈఓ బాబురావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమాన బాధ్యత వహించాలని తెలిపారు. పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలంటే రోజువారీ చదువు, ప్రవర్తనపై గమనిక ఉండాలన్నారు. ఇంట్లో కూడా చదువుపై ప్రోత్సాహం ఇవ్వడం, పాఠశాలతో నిరంతరం సంప్రదింపులు జరపడం అవసరమని సూచించారు. చెడువ్యసనాలపై అడ్డుకట్ట వేయాలన్నారు. ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం కొత్తూరు ఆశ్రమ పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి, పిల్లలు బడి అనంతరం ఎవరి వద్ద ఉంటున్నారన్న దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలల్లో కూడా విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాల సమావేశంలో ఎంపీపీ అప్పలరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై షణ్ముఖరావులు విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై వివరించారు. విద్య లేకుండా సమాజంలో ఎదగడం కష్టమని, లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని చేరేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈవయస్సులో భావోద్వేగాలు ఎక్కువగా ఉండటం వల్ల తప్పుడు నిర?యాలు తీసుకునే ప్రమాదం ఉంటుందని, స్నేహాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. చట్టాలు తెలియక చేసిన తప్పులు కూడా శిక్షార్హమని విద్యార్థులకు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సక్రమ భాగస్వామ్యంతోనే విద్యార్థుల భవిష్యత్తు సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులు, ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తుపై చర్చించారు. సమావేశాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడంలో ఉపయోగకరంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

## మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో అలరించిన విద్యార్థినిలు



**విశాలాంధ్ర-చింతపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఎపిడియుకేషన్ మండలంలోని అన్ని పాఠశాలలు, ఆశ్రమ వసతి గ ృహ పాఠశాలల వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ పాఠశాలలో విద్యార్థినిలు ప్రదర్శించిన విన్యాసాలు ఆహుతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతోపాటు క్రీడా నైపుణ్యం పెంపొందించడం అభినందనీయమని ఉపాధ్యాయినీలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిఎస్ఎన్ రాజు, ఆశ్రమ వసతి గ ృహ అధికారిని నూకరత్నం, పిఈటి వరలక్ష్మి, ఇతర ఉపాధ్యాయునిలు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా దృక్పథం అలవరుచుకోవాలి

**ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభోత్సవంలో ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి**

**విశాలాంధ్ర-చింతపల్లి :** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా ద ృక్పథాన్ని అలవరుచుకుని తమ తమ ప్రాంతాల అభివ ృద్ధికి తమ వంతు క ృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాన్ని తోటి అధ్యాపకులతో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఎన్ ఎస్ స్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖు నుండి 11వ తారీకు వరకు చిలకలమామిడి, మరియు చింతపల్లి దత్తత గ్రామాలలో ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మొదటి రోజైన శుక్రవారం ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించిన ఆమె ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక కార్యక్రమాల గురించి శిక్షణ తరగతలు నిర్వహించారు. ఏడు రోజుల పాటు దత్తత గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధికి, యువతి, యువకులు తమ వంతు కృషి చేసి దత్తత గ్రామాలలో విద్యార్థులు పలు కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. విద్యార్థులకు తమ వంతు తోడుగా ఉంటామని, యువత పెడదారి పట్టకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజా శ్రేయస్సుకు పాటుపడాలని మంచి మార్గం అలవర్చుకోవాలని, విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలని అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు ఈశ్వర్, పి యు వి సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలో విత్తనాలు పంపిణీ

**విశాలాంధ్ర-ఎటపాక:** శుక్రవారం ఎటపాక మండలం కృష్ణవరం పంచాయతీ రైతు సేవ కేంద్రం లో ఎంపీటీసీ కంటే రాజు, సర్పంచ్ క ృష? చేతుల మీదుగా లబ్ది దారులకు విత్తనాలు పంపిణీ చేశారు. లబ్ది దారులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి ఎంపీటీసీ కోరారు. సచివాలయం అగ్రికల్చర్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం

**విశాలాంధ్ర-అరకులోయ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశ వేడుకలు ( పేరెంట్స్ టీచర్స్ డే) కార్యక్రమాన్ని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల బస్కిలో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శెట్టి నారాయణరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బస్కి సర్పంచ్ పాడి రమేష్ హాజరై పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటిస్తూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రసంగంలో తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి అభ్యున్నతి కోసం క ృషి చేస్తుందన్నారు. వివిధ అంశాలతో ప్రతిభ చూపించిన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కిల్లో సత్యానందం, వైస్ ఎంపీపీ కె.రామన్న,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**జీకే వీధి :** మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం పండగలాగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ చైర్మన్లు పలువురు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలల్లో మంచి విద్యతోపాటుగా విద్యాబుద్ధులు నేర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో జాయినింగ్ చేయుటకు ముందుకు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో

విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విలువలతో కూడిన విద్య, విద్యార్థులకు అవసరమన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలకు చట్టాలపై అవగాహన అవసరమని, ఆడ మగ ఇద్దరూ సమానమే ఇద్దరినీ తల్లిదండ్రులు ఒకేలా పెంచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టిడిపి గ్రామ కమిటీ పంచాయతీ అధ్యక్షులు ,మొట్టడం శరభన్న దొర, వంచుల పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు అరడ గాబ్రియెల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరి :** అనంతగిరి మండలం, చిలకల గడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం కిల్లో నోకుల్ దాస్, సరాజి మల్లేశ్వరరావులి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో

ముఖ్య అతిథులుగా.. లిడాక్టర్ గణేశ్వరరావులి, స్థానిక ఎంపీటీసీ తడబారికి మితులలి, స్థానిక సర్పంచ్ అప్పారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కృష్ణవేణి, ఎస్ఎంసి చైర్మన్ లిజానకిరామ్‌లి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడబారికి మితుల, సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహకం తప్పకుండా ఉండాలని మరియు పాఠశాల అభివ ృద్ధికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గణేశ్వరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రజా భాగస్వామ్యంతోనే ముందుకు వెళుతుందని తెలియజేస్తూ. విద్యార్థులు బాల్యదశ నుండే విద్యపై ఆసక్తి కలిగే విధంగా ద ృశ్య బోధన చేయాలని, విద్యార్థులే ఆంబిషన్ తగ్గట్టు ప్రోత్సాహం అందించాలని అలాగే అంబేద్కర్, అబ్దుల్ కలాం, ముర్ము లాంటి గొప్ప వ్యక్తుల జీవిత విజయాలను విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి పాఠశాల ఉపాధ్యాయులు కమిడీ రఘు జమితి లక్ష్మణమ్మ,

పట్టాసి వనిత విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సీలేరు :** జీకేవీధి మండలం దారకొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెఘా ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణాన్ని తలపించింది. దారకొండ ప్రభుత్వ బాలుర పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమంనకు సంబంధించి తల్లులకు పాదాభి వందనం కార్యక్రమాన్ని చేపట్టారు. సీలేరు గురుకులంలో విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు అందర్ని అక్కర్షించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సేవా శిబిరం నిర్వహణ

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలలో గల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 దత్తత గ్రామం పార్వతీపురం మండలం ఎంఆర్ నగరం గ్రామంలో ప్రత్యేక సేవా శిభిరాన్ని శుక్రవారం 5వ రోజు నిర్వహించడం జరిగింది. గ్రామంలో స్వఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన చేయకూడదని, మరుగుదొడ్ల వాడకం, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యకలాపాల ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో స్వఛతే, పారిశుద్ధ్యంపై అవగాహన పెంచి, ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, ఎన్ఎస్ఎస్ పిఓ జి. ఆశ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా 3.0 మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్

**విశాలాంధ్ర-వీరఘట్టం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది, ముందుగా విద్యార్థి తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించి ప్రతి తరగతి గదిలో సమావేశపరిచారు. తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్ట్ చూపించి వాళ్లకి వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి లోకేష్ భామినిలో నిర్వహించిన కార్యక్రమాన్ని వీడియో వేసి తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు చూపించారు. కార్యక్రమం అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనంచేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి సోంబర, ఉపాధ్యాయులు అను వెంకట్రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బొడ్లపాడు గ్రామంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఎంఈఓ-2 ఆర్.ఆనందరావు పాల్గొన్నారు.

**గంగవరం :** గంగవరం మండలం శుక్రవారం నాడుకూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశ పెట్టిన పథకాలు అమోఘమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్రఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూరా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ కె సూర్యలక్ష్మి అధ్యక్షతన తలిదండ్రుల సమావేశం నిర్వహించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. పద్మావతి సౌజన్యంలో మా తెలుగు తల్లికి మల్లెపూ దండ గేయంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టేలా తగు శ్రద్ధ వహించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాగే తమ పిల్లలపై తలిదండ్రులు కూడా పూర్తి పర్యవేక్షణతో ఉండాలని కోరారు. విద్యార్థులకు తల్లికి వందనం వర్తింప జేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అని కొనియాడారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం ఇంట్లో ఒక్క పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపు జేస్తే మన ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు నాణ్యమైన ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందిస్తుందని అలాగే వసతి గృహాల్లో వారికి అదనంగా కొన్ని రకాల సదుపాయాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకి దోహద పడుతుందని స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో తలిదండ్రుల సమావేశాలే కరువయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో చాలా మంచిగా ఇలాంటి సమావేశాలు పండుగ వాతావరణంలో ఏర్పాటు చేయటంతో పాటూ ఆయా పాఠశాల, కళాశాల, వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో వారే గుర్తించి పరిస్కారం కొరకు సూచనలు చేసే వెసలుబాటు కల్పించిన ఘనత కూటమిదే అన్నారు. అలాగే విద్యాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థ ద్వారా కలిగే జ్ఞానంతో పాటూ అన్ని రంగాల్లో జ్ఞానము సంపాదించాలన్నారు. ఆడపిల్లలు ఎలాగ ఉండాలన్న దానిపై వారిని చైతన్యం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలపై క్షుణ?ంగా వివరించారు. కాబట్టి అలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా పిల్లల పురోభివృద్ధి పై ఎప్పటి కప్పుడు వారి తలిదండ్రులకు తెలియ జేయాలన్నారు. ప్రతీ విద్యార్థి యోగ క్షేమాలు పై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పాఠశాలలో కొన్ని రకాల సమస్యలు ఉన్నట్లు ప్రాముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉందన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఇంకా తన దృష్టిలో పలు సమస్యలు ఉన్నాయని అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు.కార్యక్రమంలో ఆమె వెంట ఏజెన్సీ జిల్లా విద్యా శాఖాధికారి వై.మల్లేశ్వరరావు, గంగవరం మండల విద్యా శాఖాధికారి టీ.మల్లేశ్వరరావు , ఎంపీడీఓ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ తురక లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ పాము అర్జున్, మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, ఎంపీటీసి వందా ఆదినారాయణ, దుమ్ముల భాను, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, శారపు సత్యవేణి, మాజీ సర్పంచ్ పరమేశ్వర దొర, తెదేపా నాయకులు పులగా రాజు, కారం ప్రసాద్, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, గంగవరం సీడీపీవో వి.సుచరిత ఆదిలక్ష్మి, యన్ ఆర్ ఇ జి ఎస్ ఏపీఓ ప్రకాష్ , అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తలిదండ్రులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

55

**వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా, మండలంలోని, సున్నం వారి గూడెం గ్రామంలో సున్నం వారి గూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ ఓ ప్రకటనలోతెలిపారు. మొదటగా విద్యార్థుల తల్లిదండ్రులను, పాఠశాల యజమాని కమిటీ సభ్యులను పుష్ప గుచ్చాలతో, ఘనస్వాగతంతో పాఠశాల నందు ఆహ్వానించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, తమ పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును చూపించి విద్యార్థుల పురోగతిని తెలిపారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వల్ల వచ్చే దుష్పరిమాణలను వివరించారు. తల్లిదండ్రులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నేటి బాలలే రేపటి పౌరులు అని సూచించారు.

ఈ సమావేశంలో సీనియర్ ఉపాధ్యాయులు జల్లి బాబురావు, టి వెంకటయ్య పిల్లలకు తగు సూచనలు ఇచ్చారు. తదుపరి పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సుమారుగా 300 మందికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో చక్కటి భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రాజవొమ్మంగి :** రాజవొమ్మంగి మండలం ప్రభుత్వ గిరిజన గురుకుల, ఆశ్రమ, ఎంపిపి,జిల్లా పరిషత్,ఏకలవ్య పాఠశాలలలో శుక్రవారం ఆయా పాఠశాలకు చెందిన ఉపాద్యాయ సిబ్బంది ఘనంగా మెగా పేరెంట్స్

సమావేశాలు నిర్వహించారు,పాఠశాల యాజమాన్యం ముందుగా విద్యార్థుల పేరెంట్స్ కి ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు,వారు లోనేయ్యే చేడు వ్యసనాలు,గుడ్ టచ్,బేడ్ టచ్ గురించి,పిల్లల పట్ల తగు జాగ్రత్తాలు తీసుకొనేలా వారికి అవగాహన కల్పించారు, అనంతరం ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సిఐ గౌరి శంకర్,ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని,బెట్టింగ్ యాప్ లకు,లోన్ యాప్ లకు ప్రభావితం కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లితండ్రులదేనని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్,సభ్యులు గ్రామ పెద్దలు,విశ్రాంత ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఎటపాక :** మెగా పేరెంట్ మీటింగ్ ఎటపాక మండలం ఎంపీపీ పాఠశాల గన్నవరం కాలనీ యందు మెగా పేరెంట్ మీటింగ్ సమావేశం ఘనంగా

నిర్వహించారు. పాఠశాలను సుందరంగా అలంకరించారు. ముందుగా విద్యార్థి తల్లిదండ్రులకు, చైర్మన్‌లకు పుష్ప గుచ్చం ఇచ్చి విద్యార్దులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా చైర్మన్ ను ఆహ్వానించారు. ముందుగా సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ పిడియాల మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్దులు, తల్లి దండ్రులు సమన్వయంతో విద్యార్థుల చదువులు ముందుగు సాగాలన్నారు. తల్లి దండ్రులకు క్రీడలు నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రధమ ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యరాలు సుస్మిత, వైస్ చైర్మన్ ఖాతునా , కమిటీ నెంబర్ కుంజా శ్రీను, హసీనా, అరుణ, సింధు, రాజేశ్వరి, ప్రమీల, సౌజన్య, పీడియాల వెంకట నర్సు , తదితరులు పాల్గొన్నారు.

**ముంచంగిపుట్టు :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాల-1లో ప్రధానోపాధ్యాయుడు పి.మహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఎంఈవో కృష్ణమూర్తి, ఐసిడిస్ సిడిపివో విమలకుమారి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో కృష? మూర్తి మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకుని తమ జీవితాలను పాడుచేసుకో వద్దని, చెడు వ్యసనాలు,అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. అనంతరం ఐసిడిస్ సిడిపివో విమలకుమారి మాట్లాడుతూ పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తల్లిదండ్రుల భాగస్వామ్యం తోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులకు ఆమె వివరించారు. అలాగే బాల్య వివాహాలకు విద్యార్థులు అందరూ దూరంగా ఉండాలని ఆమె అన్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలలో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆర్.చంద్రశేఖర్ బి.శంకర్ రావు కె.ఆదినారాయణ సిహెచ్ ధనుర్జయ్ పి.గిరీష్ బాబు ఎస్.నారాయణ టి.చిన్న కొండబాబు కె.రాజారావు, కె.కళ్యాణ్, కె.గంగభవానిలతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వై.రామవరం :** మండలంలో శుక్రవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్

సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. యార్లగడ్డ, వై.రామవరం, పనసల పాలెం, దాలిపాడు, కోట ఆశ్రమ పాఠశాలు, తోటకూరపాలెం కేజీబీవీ, వై.రామవరం జూనియర్ కళాశాల ల్లో సమావేశాలు జరిపి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా సమావేశాల్లో మండల ప్రత్యేకాధికారి దయానంద, ఎంపీడీవో బాపన్న దొరలు, ప్రజాప్రతినిధులు పాల్గొని తల్లిదండ్రులకు సూచనలు చేశారు.

**అడ్డతీగల :** విద్యార్థి దశలో ఉన్న ప్రతి ఒక్కరి పట్ల గురువులతోపాటు తల్లిదండ్రులు కూడా సమన్వయంతో శ్రద్ధాసక్తులు చూపడం వల్ల పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు ,ప్రముఖులు వ్యాఖ్యానించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అడ్డతీగల మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని ఆశ్రమ ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో కూడా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తమ పిల్లలు పాఠశాలలలో ఏ విధంగా చదువుతున్నారు ఇకపై ఏ విధంగా వారిని తీర్చిదిద్దాలో అందులో తల్లిదండ్రుల పాత్ర ఎంతవరకు ఉంటుందో అనే విషయంపై ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు ప్రతి విద్యార్థి ఇంటి వద్ద ఉన్న సమయంలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధించే అంశాలను మరల ఇంటి వద్ద తరీదు ఇచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తుందని వెల్లడించారు అడ్డతీగల మండలం మొత్తం కోలాహలంగా జరిగిన ఈ మెగా పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

**చింతూరు :** మండలంలో నిమ్మల గూడెం ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకుబిజమాలాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాబిజమాల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు,వారి ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి చర్చించుకోవలసిన అవసరం ఉందని అన్నారు.ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు ఎలా గౌరవిస్తారో, ఇతరుల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల కూడా ప్రేమ,గౌరవాన్ని అలవరచుకొని ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు వారి యొక్క తల్లిదండ్రులు కూడా గౌరవించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని అన్నారు. విద్యార్థులలో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా యోగా మరియు క్రీడలను నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో పని చేయడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మెగా పేరెంట్స్, టీచర్స్ డే వేడుకలను పురస్కరించుకొని మండలంలోని విద్యాలయాలన్నీ పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ వేడుకలతో విద్యాలయాలలో కోలాహలం సంతరించుకుంది. మండల కేంద్రంలోనే గాక, మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని అన్ని విద్యాలయాలలో పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతిగృహం (1),(2), అదేవిధంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలతోపాటు మండలంలోని అన్ని ఆశ్రమ వసతి గృహ పాఠశాలల వద్ద ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిహెచ్ స్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో స్థానిక జడ్పిటిసి పోతురాజు బాలయ్య, కూటమి పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందన్నారు. ప్రస్తుత రోజులలో విద్యార్థుల బాధ్యత గురువులతోపాటు తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. ఇంటివద్ద, పాఠశాల లోనూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

**ముంచంగిపుట్టు :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు

మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ దారాపల్లిలో గల ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్.రాజు ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి మండల అధ్యక్షురాలు కె .సన్యాసమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువులు లకు దైవం తో సమానంగా చూడాలని కోరారు మీకు జన్మనిచ్చిన తల్లి తండ్రులు విద్యనేర్పిన గురులు చెప్పిన విద్యతో మీ బావిష్యత్ ఆధారపడి ఉంటుంది అని ఆమె అన్నారు పాఠశాలల్లో ఉపాధ్యాయుడు చెపిన విద్య శ్రద్ధగా విని పాటించి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోని విద్య నేర్పిన గురువు కి తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనించాలని పిల్లల తల్లిదండ్రులకు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్.మత్యరాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రామకృష్ణ, వి.హరిశ్ చంద్ర, పిఏసిఎస్ మండల చైర్మన్ బాబుజీ, మండల జనసేన నాయకులు జి.జవహర్‌లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఎటపాక :** మండలంలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ముమ్మిడివరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 3.0 మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను పూర్తి ప్రక్షాళన దిశగా తీసుకువెళ్తున్నారని అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు, డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రత్యేకంగా సన్నబియ్యం , ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది చిన్నారులు చదువుతూ ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని మాట ఇవ్వటం జరిగిందన్నారు. ఆ మాట ప్రకారం తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని , ఇంత మంచి ప్రభుత్వం గతంలో ఎన్నడూ చూడలేదని , భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యా వ్యవస్థలో ఇంకా అనేక రకాల మార్పులు తీసుకురావడం కోసం విద్యాశాఖ మంత్రి

నారా లోకేష్ చర్యలు చేపట్టారని అన్నారు. అనంతరం టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా విలువలతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందని, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించకుండా, మంచిగా విద్యనభ్యసించి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సరియం రాజులు , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సర్పంచ్ శివ కనకరాజు, ఉపసర్పంచ్ నరసింహారావు , టిడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము , స్థానిక వైద్యాధికారులు డా.దేవీనాగ్, డా.శ్రీలక్ష్మి, పోస్ట్ మాస్టర్ చిలుకూరు శ్రీనివాసరావు , వార్డెన్ , నేను సైతం స్వఛ్ఛంద సంస్థ కార్యదర్శి , విలేకరి బుడిబుడి నాగార్జున, గ్రామ పెద్దలు, పేరెంట్స్ , విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గడపరాయి గ్రామంలో మెగా

టీచర్స్, పేరెంట్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణ, ఉత్తమ విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్రతోపాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉండాలన్నారు. పాఠశాలలో ఉన్నంత సేపు ఉపాధ్యాయులు, ఇంటికి చేరుకున్న తర్వాత తల్లిదండ్రులు విద్యార్థుల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల సుహృదాహేన్ని పెంపొందించడమే గాక విద్యార్థుల క్రమశిక్షణకు ఎంతగానో దోహద పడుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వసుపరి సామ్యూల్, ఉపాధ్యాయునిలు రమణమ్మ, గిరిజా కరుణకుమారి, రాధా రుక్మిణి, ఉపాధ్యాయుడు బాలరాజు, వార్డు సభ్యుడు లింగబాబు , అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కురుపాం :** మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జీరో పాయింట్ త్రీ లో

భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కురుపాం లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశాలు వారి తరగతి గదులలో నిర్వహించడమైనది. అనంతరము ప్రిన్సిపాల్ ఎం కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ లో కళాశాల యొక్క ప్రగతిని మరియు కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రిన్సిపల్ కుమార్ స్వామి తల్లిదండ్రులకు తెలియజేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని వారు మంచి మార్కులతో ఉత్తీర?త సాధించుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. కళాశాలలో కమిషనర్ వారి సూచన ప్రకారము సంకల్ప ప్రోగ్రాం అమలు చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల యొక్క చదువుపై శ్రద్ధ వహించి వారిని ప్రతి దినము కళాశాలకు పంపించాలని అదేవిధంగా ఇంటి వద్ద వారు చదువుకొనటానికి కావలసిన పరిస్థితులను కల్పించాలని కోరారు. అనంతరము కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించి కళాశాల ప్రాంగణంలో నాటిన మామిడి,కొబ్బరి, బాదం, నేరేడు, జామి, ఉసిరి, కదంబము, మొదలైన దేవతా వృక్షాలను కూడా వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి సంరక్షించడం జరుగుతుందని భవిష్యత్తులో ఈ కళాశాల సుందరవనం గా తీర్చి దిద్ద పడుతుందని దీనికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరము డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజనాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డిగూడెం

ఎం.పీ యు.పి.ఎస్‌లో మెగా పి. టీ.ఎం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆహ్వానించడానికి స్వయంగా ఆహ్వాన పత్రికలు తయారు చేయడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం స్కూల్ చైర్మన్ ముత్యాల సురేష్ మాట్లాడుతూ సమాజం మనకు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని విద్యార్థి దశ నుంచే కల్పిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ మంచి నడవడిక నేర్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలను ఏర్పాటు చేస్తుందని, ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, మంచి అవగాహన ఏర్పడుతుందని అన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లల చదువు పట్ల శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత స్థానాలకు చేరుకునేలా ఇంటి దగ్గర శిక్షణ ఇవ్వాలని, అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల స్నేహభావంతో ఉండాలి అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బహుమతులు ప్రదానం చేసారు, ఈ కార్యక్రమంలో స్కూలు చైర్మెన్ ముత్యాల సురేష్, ఉపాధ్యాయులు హెచ్‌ఎం వెంకటరమణ, అనూష, ఉమాదేవి రవి కామేష్, బాలు, వెంకట్ రాజ్, మరియు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యర్రా శంకరరావు మాస్టారును అభినందించిన ముఖ్యమంత్రి, మంత్రి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు యర్రా శంకరరావును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు శుక్రవారం బామిని మండలంలో మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యాశాఖ స్టాల్ లను ముఖ్యమంత్రితో పాటు విద్యాశాఖ మంత్రి పరిశీలించారు ఈ సందర్భంగా శంకర్రావు ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించిన వారికి ప్రస్తుతం పాఠశాలలో రాష్ట్రంలో జరుగుతున్న అభ్యసన సామాగ్రి ఉద్యోగం గురించి మరియు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలవుతున్న తీరును గురించి పూర్తిగా వివరించారు దీనితో ఆయనను ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అభినందనలు తెలియజేశారు.

## కలలకు రెక్కలు' పథకంతో విదేశీ విద్యకు సహకారం

- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్
- మూడేళ్లల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి... మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలి
- ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తోన్న మంత్రి లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూలును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-పార్వతీపురం/భామిని : విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికోసం 'కలలకు రెక్కలు' పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం, భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం 3.0 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్ ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి. దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అదుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కై, మౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా వాటిని అందిపుచ్చుకుంటున్నారు. పరీక్షలు జరిగిన తర్వాత సమర్థత తెలుసుకోవడం కాకుండా ఎప్పటికప్పుడు పిల్లల చదువును విశ్లేషించేలా క్లిక్కర్ బాగా పని చేస్తోంది. పిల్లలు మట్టిలో మాణిక్యాలు... సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. అంధ క్రికెట్ క్రీడాకారిణి కరుణ కుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ను సాధించింది. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. అందుకే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. అంతే కాకుండా ఈ తరహా సమావేశాల్లో అందరూ పాల్గొంటున్నాం. పల్నాడులో మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి...** 'ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారు... కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్‌లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పనిచేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నాం. విద్యలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు క్లస్టర్ అప్రోచ్ ద్వారా ప్రయత్నిస్తున్నాం. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నాం. విదేశాలకు వెళ్లి టీచర్లు అధ్యయనం చేస్తున్నారు. టీచర్లను రిక్రూట్ చేయకుండా చదువు చెబితే అది బూటకమే అవుతుంది. ప్రభుత్వ టీచర్లను నియమించాం... చక్కటి చదువు చెప్పిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. ట్రాన్స్‌ఫర్లను పారదర్శకంగా నిర్వహించాం. పిల్లలకు అవసరమైన విద్యను అందిస్తాం... దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉంది.' అని సీఎం సూచించారు.

**విద్యార్థులు... వినూత్న ఆలోచనలు...** 'ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక టీచరుకు 18 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఒక టీచరుకు 25 మంది పిల్లలు ఉన్నారు. అంటే ప్రభుత్వ స్కూళ్లే బెటర్ అని అర్థమవుతుంది. స్కూళ్లకు ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేశాం... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితి రావాలి. గతంలో టీచర్లను అవమానించారు. మద్యం షాపుల దగ్గర నిలబెట్టారు. టీచర్లను గౌరవించే బాధ్యత మాది. పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది. ఏపీ విద్యా రంగాన్ని దేశంలో నెంబర్ 1 చేయాలి. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. మేం సరి చేస్తున్నాం. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాం... పిల్లలు అదరగొట్టారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నాం. ఏడో తరగతి నుంచి వినూత్నంగా ఆలోచించాలి. గ్రూప్‌గా వ్యక్తిగతంగా ఇన్నోవేషన్స్ చేసేలా ఆలోచన చేయాలి. ఇన్నోవేటివ్ గా ఆలోచించే వారిని జిల్లాల స్థాయిలో గుర్తిస్తాం. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. ఆ సదస్సుకు వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తాం. పిల్లల ఆలోచనలు బాగుంటే వారి ప్రతిభను గుర్తించి రివార్డులు అందిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ సోలార్ ప్యానెళ్లు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేయాలి.'అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఏపీలోని విద్యార్థుల బాధ్యత విద్యా శాఖ మంత్రిదే...** 'మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయమన్ని తెలుసుకునేందుకు నేను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదు... లోకేష్ కు చదువు చెప్పే టీచర్లతో నేను ఎప్పుడూ మాట్లాడలేదు. అంతా లోకేష్ తల్లి భువనేశ్వరీనే చూసుకునేవారు. కొన్ని అంశాల్లో లోకేష్‌కు ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాం.. ఆ తర్వాత చక్కగా చదువుకున్నారు... ఇప్పుడు మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్ ను నేను ఫోర్స్ చేయలేదు. వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించాను. కానీ లోకేష్ రాజకీయాల్లోకి ఇష్టంతో వచ్చారు. విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా... విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారు. దానికి అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. భువనేశ్వరి లోకేష్ ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారు... ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్ దే.'అని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష? సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## మావోయిజం వద్దు... అభివృద్ధే ముద్దు

### మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత నినాదాలు, భారీ ర్యాలీ

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత భారీ ర్యాలీ నిర్వహించారు. మావోయిజం వద్దు అభివృద్ధి ముద్దు, ఇన్ ఫార్మర్ల నెపంతో అమాయకులను చంపొద్దు నినాదాలు చేశారు. చింతూరు బస్టాండ్ నుండి మెయిన్ సెంటర్ మీదుగా చింతూరు శబరి బ్రిడ్జి వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అమాయకులైన ఆదివాసీలను ఇన్ఫార్మర్ల నేపంతో హత్యలు గావిస్తున్న మావోయిస్టులను పూర్తిగా వ్యతిరికించారు. అభివ ృద్ధికి అడ్డుపడుతూ అనేక విధ్వంసాలకు పాల్పడుతున్నారని దీని వలన గిరిజన గ్రామాలకు రోడ్డు, బస్ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సమాచార ప్రతినిధులుగా గిరిజనులను మట్టు పెడుతున్నారంటూ ఇది అన్యాయమని నినాదాలు చేశారు. వారి ఉనికిని చాటుకోవటానికి దారి వెంట వస్తువెళుతున్న వాహనాలను దగ్ధం చేయటం, రోడ్డు నిర్మాణానికి వచ్చిన యంత్రాలను తగలబెట్టడం మంచిది కాదని మారు మూల గ్రామాలకు దీని ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేరడం లేదని నినాదాలు చేశారు. మావోయిస్టుల సిద్ధాంతాలకు, ప్రభావాలకు లొంగకుండా ప్రజా సంక్షేమానికి పాటుపడాలని మావోయిస్ట్ పీపుల్స్ లిబరేషన్ గేరిల్లా ఆర్మీ వారోత్సవాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మారుమూల గ్రామ గిరిజన యువతతో పాటు, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డోకి శీలలో సందడిగా పిటీజీ సమావేశం

### ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యత : హెచ్ఎం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: చదువు నేర్చుకున్న గురువులతోనే కలిసి నేడు ఉద్యోగం చేయడం, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడం ఎంతో ఆనందంగా ఉందని గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు శుక్రవారం పాఠశాల ఆవరణలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. గిరిజన విద్యార్థులు కావడంతో దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు ఎక్కడా కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు కలగకూడదు అన్న ముందస్తు ఆలోచనతో వారికి ప్రత్యేక ఏర్పాట్లు భోజనం అతిథి మర్యాదలు చేశారు. ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులంతా పాఠశాల ఆవరణ అంతా శుభ్రం చేసి పచ్చని మామిడి తోరణాలు కట్టి ఎక్కడికక్కడ శుభసూచికంగా అరటి చెట్లను ఉంచి సమావేశానికి వచ్చిన పెద్దలతో పాటు తల్లిదండ్రులను ప్రత్యేక ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. ఎవరి తల్లిదండ్రులను ఆ చిన్నారి సాదరంగా ప్రేమతో పలకరిస్తూ సభా వేదిక వద్దకు తీసుకువెళ్లారు. గిరిజన తల్లిదండ్రులకు ప్రభుత్వం నుండి జరుగుతున్న మర్యాద చూసి ఒక దశలో వారు భావోద్వేగానికి లోనయ్యారు. తల్లిదండ్రుల సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో కూడా ఏదో ఒక నైపుణ్యత, శక్తి ఉంటుందని దాన్ని తెలుసుకొని వెలికి తీయాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు తమ భుజాలపై ఉందన్నారు. విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ, ప్రభుత్వ విద్య బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరూ ఆహ్వానించాలని తమ తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే అనేక కొత్త కొత్త వ్యవస్థలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. డోకి శీల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతూ ఇటీవల రాష్ట్రస్థాయి వాలీబాల్ తో పాటు రన్నింగ్ పోటీల్లో స్వర? పథకాలు సాధించడం గిరిజన విద్యార్థుల యొక్క ఘనతని కొనియాడారు. రానున్న పదవ తరగతి పరీక్షలను ద ృష్టిలో ఉంచుకొని ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ రూపొందించుకొని చదివి కష్టపడి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తేవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వారి యొక్క మనోగతాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు న ృత్యాలు చేస్తూ పాఠశాల అంతా సందడి చేశారు.సమావేశానికి వచ్చిన ప్రతి విద్యార్థి ఒక తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లతో పాటు రవాణా కింద ప్రత్యేక ఆటోలను సిద్ధం చేసి వారి వారి స్వగ్రామాలకు డిప్యూటీ వార్డెన్ రమేష్ పిఈటి వాసుదేవరావు పర్యవేక్షణలో తరలించారు.

## పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు అన్నివిధాలుగా సహకారమందిస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం భామిని మండలం ఏపీ మోడల్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణకు నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మన్యం ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పనకు రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, కోసం అన్ని విధాలుగా నిధులు సమకూరుస్తామన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ప్రిన్సిపాల్ వై.నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కొమరాడ : ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పాటించవలసిన ప్రతి ఒక్క తల్లిదండ్రులకి ఉందని ఇప్పుడున్న పోటీ ప్రపంచం లో మన పిల్లలపై పిల్లలు ప్రవర్తనపై ఎప్పటికప్పుడు జరుగుతున్న పోటీ పరీక్షల్లో మన పిల్లలు రాసిన ప్రతి పరీక్షలు తల్లిదండ్రులు గమనించవలసిన అవసరం అలాగే చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు వాళ్లు ఒక్క విద్యార్థులు ఆల అభిప్రాయాల ప్రకారం తల్లిదండ్రులు, తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ సాధించాలని ఆయన అన్నారు అనంతరం స్థానిక కూటమి నాయకులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులకు కళాశాల సిబ్బంది వారు ఘన స్వాగతం పలికారుహెరాలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ ను, ఆరోగ్య స్థితిగతులను తల్లిదండ్రులతో అధ్యాపకులు చర్చించడం జరిగింది ప్యానెల్స్ లో స్కిల్ ఎడ్యుకేషన్, డ్రగ్స్ వ్యతిరేక అంశాలను, పోటీ పరీక్షలపై అవగాహన ద ృశ్యామాలికలను, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టెక్స్ట్ బుక్స్ ను, స్టడీ మెటీరియల్స్ ను నోట్స్ లను ప్రాక్టికల్ మాన్యువల్సును ఈప్ సెట్ మెటీరియల్, క్రీడలు యొక్క ఎగ్జిబిషన్ ను వీక్షించారు. విద్యార్థుల ప్రగతి గురించి, కళాశాల అభివ ృద్ధి గురించి తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న పౌష్టికాహారాన్ని , చదువుకోడానికి డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ అకాడమిక్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకొనేలా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని కోరారు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన విద్యార్థి తల్లిదండ్రులు సేకరించారు ఈ కార్యక్రమంలో బొంగు బాలాజీ బత్తిలి శీను నూకరాజు ఎన్ ఎస్ ఎస్ పిఓ శ్రీ ఎస్. భాస్కర రావు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి

### రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆత్మీయ సమ్మేళనంకు హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-బెలగాం : విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వైద్యుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విశిష్ట అతిథులుగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీర పాండ్యన్, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ కె. పద్మావతి హాజరయ్యారు. సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ఎదుర్కొంటున్న టైం బౌండ్ ప్రమోషన్స్, ఇన్ సర్వీస్ పీజీ కోటా, ట్రైబల్ అలవెన్స్, నేషనల్ ఇంక్రిమెంట్స్ తో పాటుగా కొత్తగా ఉద్యోగంలో చేరిన వైద్యులకు అవసరమైన శిక్షణ, పిహెచ్సీలలో నాలుగవ స్టాఫ్ నర్స్ మరియు రాత్రిపూట భద్రత కొరకు నైట్ వాచ్మెన్, అనధికారుల వ్యక్తులచే పిహెచ్సీ పర్యవేక్షించుట, సంచార చికిత్స నందు మౌలిక సదుపాయాలు, సమ్మె కాలం నందు వేతనం చెల్లించుట వంటి అనేక సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పడటానికి గల కారణాలు వివరిస్తూ తమ హక్కుల కోసం కఠినంగా ఎలా అయితే ఉంటున్నామో అదేవిధంగా ప్రజల ఆరోగ్య సేవలు పట్ల కూడా అంతే అకుంఠిత దీక్షతో ఉంటామని తెలిపారు. తమ సమస్యల పట్ల సానుకూల ద ృక్పథంతో స్పందించి పరిష్కారం తీసుకొచ్చే విధంగా చొరవ చూపిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఆధ్వర్యంలో వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కమిషనర్ జి. వీర పాండ్యన్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పట్ల అలాగే పనితీరు పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల ద ృక్పథంతో ఉంటుందని ఏదైతే వైద్యులు అడుగుతున్న ప్రధానమైన అంశాలు ఉన్నాయో వాటికి స్పందిస్తామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల సైతం పిహెచ్సి వైద్యులు ఖచ్చితంగా మిగిలిన సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సేవలు అందించాలని డైరెక్టర్ పద్మావతి తెలిపారు. మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్య వ ృత్తి అత్యంత పవిత్రమైనదని వైద్యులందరూ కూడా కేవలం వ ృత్తి ధర్మం అని కాకుండా సేవా ద ృక్పథంతో పనిచేయాలని, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకోవాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తూ సరికొత్త సాంకేతికతను ఉపయోగించి అన్ని విధాలుగా ముందుకు నడవాలని, అలానే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అడుగుతున్న ప్రతి సమస్య కూడా సాహితికమైనదేనని ఖచ్చితంగా వారు అడిగిన టైం బౌండ్ ప్రమోషన్స్ పట్ల కమిటీ ఏర్పాటు చేసి నిర?యం తీసుకుంటామని, ట్రైబల్ అలవెన్స్ సెకండరీ హెల్త్ హాస్పిటల్స్ తో సమానంగా ఎప్పటినుంచి వస్తున్నాయో పబ్లిక్ హెల్త్ వైద్యులకు కూడా అందిస్తామని, నోషనల్ ఇంక్రిమెంట్స్ ఆర్థిక శాఖలో క్లియరెన్స్ ఇప్పిస్తామని అలాగే మిగిలిన అన్ని సమస్యల పట్ల విధానపరమైన నిర?యం ఈ నెలలోనే జరగబోయే సమావేశంలో నిర?యం తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి సమావేశాలు మరిన్ని జరగాలని చర్చా వేదికల ద్వారా ప్రజారోగ్య సేవలు మరింత పటిష్టం చేయాలని, ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘానికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘ కార్యదర్శి డాక్టర్ కిషోర్, ఇతర రాష్ట్ర ప్రతినిధులు, వివిధ జిల్లాల వైద్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామ పంచాయతీ కావాలంటూ గ్రామసభ తీర్మానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీలో ఉన్న అమ్మిరేకుల,కొత్త వీధి, కిమ్మలగడ్డ గ్రామాలకు చెందిన గిరిజనులు తమకు ప్రత్యేకంగా ఈ మూడు గ్రామాలకు కలిపి కొత్తగా గ్రామ పంచాయతీ కేంద్రం ఏర్పాటు చేయాలంటూ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి,గ్రామ సభ తీర్మానం చేశారు,ఈ మూడు గ్రామాల గిరిజన ప్రజలు పంచాయతీ కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్లు అటవీ మార్గంలో నడిచి వెళ్ళవలసి వస్తుందని,రోడ్డు మార్గంలో అయితే18 కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్ళవలసి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు,950 మంది జనాభా కలిగిన ఈ మూడు గ్రామాలకు ప్రత్యేకమైన పంచాయతీ ఏర్పాటు చేయాలని మూడు గ్రామాల ప్రజలు ఏకకంఠంతో కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిరంజీవి,ఏపీ ఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు,ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సిహెచ్ లోవ లక్ష్మి,దొడ్డం రెడ్డి చిన్నతల్లి,గిరిజన సంఘం నాయకులు సింగిరెడ్డి అచ్చారావు,ఎల్లం రాంబాబు, శివప్రసాద్,ఈడే లింగమ్మ,పెసా కమిటీ సభ్యులు,మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వాగు కష్టాలు తీరాలంటే నర్సాపురం నుంచి రోడ్డెయ్యాలి

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలో గుంపెనపల్లి లక్ష్మీపురం గ్రామాలకు సీతపల్లి వాగు కష్టాలు తీరి రవాణా సౌకర్యాలు మెరుగు పరశి మారుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలను అందిపుచ్చుకోవాలంటే కోట్లు ఖర్చుపెట్టి వాగుకు వంతెన నిర్మాణం చేపట్టే బదులు నర్సాపురం నుంచి రోడ్డు మార్గాన్ని బి టి రోడ్డు గా వేసి నట్లు అయితే మైదాన ప్రాంతాలతో ఆ గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయి. ఏజన్సీ ముఖ్య ప్రాంతమైన రంపచోడవరం కు రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయి. నాయకులు మారినప్పుడల్లా రోడ్డు ప్రతిపాదనలు తెరపైకి రావడం మళ్ళీ పట్టించుకోకపోవడం ఆ గ్రామాలకు పరిపాటిగా మారింది. ఆదివారం వారపు సంత కు రంపచోడవరం వెళ్లాలంటే ఉద ృతం ప్రవహించే వాగు దాటి వెళ్లాల్సిందే. ఈ గ్రామాలకు రోడ్డు వేసేందుకు గతంలో సీతపల్లి వాగుపై వెలగపల్లి వద్ద వంతెన నిర్మించేందుకు అప్పటి ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి శంఖుస్థాపన చేసి శిలా ఫలకం కూడా వేయగా దీనికోసం మెటల్ ఇసుక అక్కడ వేయడం జరిగింది. కాంట్రాక్టర్ నిరక్ష్యం కారణమో మరే ఇతర కారణాలు తోనే అది అధిలోనే ఆగిపోయింది. రెండు గ్రామాలు సుమారు 100-120కుటుంబాలు వీరి కోసం సుమారు 100మీటర్లు వంతెన ఎందుకు అనుకున్నారో ఏమో ఆదిలోనే అంశప్పాదు అన్నట్టు ప్రతిపాధనల స్థాయిలోనే ఆగిపోయింది. దీనితో అభివ ృద్ధి కి ఆమడ దూరంలో చిర కాల ఆ గ్రామస్తుల కోరిక అయినటువంటి రోడ్డు కల కలగానే మిగిలి పోతుంది.

## విద్యార్దులు క్రమశిక్షణతో మెలిగి ముందంజలో నిలవాలి

విశాలాంధ్ర-ఎటపాక: విద్యార్దులు క్రమశిక్షణ తో మెలిగి ముందంజలో నిలవాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు పేర్కొన్నారు. శుక్రవారం ఎటపాక మండలం నల్లకుంట ఆశ్రమ పాఠశాలలో మెగా పేరెంట్ సమావేశం ఘనంగా నిర్వహించారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్దులు ప్రభుత్వం కల్పిస్తున్న సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్దులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో చదివి జన్మించిన తల్లి దండ్రులులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోడే. నాగిరెడ్డి, కారం మోహన్ రావు మల్లం భద్రయ్య, సవలం రామకృష్ణ, అనిగి విజయ కుమార్, సోడే.రవితేజ, సోడే.వీరాజు , సోడే. వేంకట సీతారామరాజు,కారం దారయ్య చిడేం, రవికుమార్ పాల్గొన్నారు.

## అధ్యాపకుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారాముల జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయత సమావేశం మెగా పిటిఎం 3.0. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రుల సమక్షంలో తెలియపరిచారు ప్రభుత్వం ఫిబ్రవరిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలను ద ృష్టిలో ఉంచుకొని సంకల్పం ద్వారా విద్యార్థులకు ప్రణాళికను ఏర్పాటు చేసి ఆ ప్రణాళికను ,విద్యార్థులను పరీక్షలకు సిద్ధంగా తయారు చేస్తామనీ, స్కిల్ డెవలప్మెంట్ మాదకద్రవ్యాలు నివారణ గురించి విద్యార్థులకు క్షుణ?ంగా వివరించారు ప్రతి ఒక్క తల్లి తండ్రి తమ పిల్లలను ఇంటి వద్ద చదివించాలని వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలని చెప్పారు, అనంతరం ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులకు వారి బంగారు భవిష్యత్తు గురించి ఉన్నతమైన సూచనలు ఇచ్చి నేటి బాలలే రేపటి పౌరులుఅని పిల్లల జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దడానికి ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయత సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారికి తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం హెచ్ ఈ సి విద్యార్థిని వి అమ ృత ఉపన్యాసాన్నీ మెచ్చుకొని,ఆమె 20 కిలోమీటర్ల నుండి నడిచి వస్తున్న విషయం తెలుసుకున్న జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ , జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయిక ృష? ఆ విద్యార్థినికి సైకిల్ బహుకరిస్తానని సభాముఖంగాతెలియజేశారు, వి అమ ృతాను ప్రజా ప్రతినిధులు అధ్యాపకులు సాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్,జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయిక ృష్ణ, ఎంపీపీ కారం లక్ష్మి , సర్పంచ్ పులి సంతోష్ కుమార్ , సుందరయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పంకు సత్తిబాబు, జి లక్ష్మణ్, కమ్మచిచు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎం చిన్నబాబు , తెలుగు అధ్యాపకులు శివప్రసాద్, అతిథి అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర రాజపురంలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం

### ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ సంజయ్ చావడా

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : నేటి నుండి మండలంలోని తాళ్లడుమ్మ పంచాయతీ చంద్రశేఖర రాజపురం గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ డైరెక్టర్ సంజయ్ చావడా అన్నారు. అయితే ఈ కార్యక్రమం గ్రామంలో వారం రోజులపాటు జరుగుతుందని ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత చెత్త నుండి సంపద తయారు చేయడం ఆహారపు అలవాట్లు ఆరోగ్యము మొదలైన అంశాలపై గ్రామస్తులకు పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ సవరపు రమణ ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 12వ తేదీ వరకు జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితే ఫలితం సాధ్యం

**చినమేరంగి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రమణ**

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడితే ఎంతటి ఫలితాన్ని అయినా సాధించగలమని క్షణమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సవర ప్రమాణ అన్నారు. శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సమిష్టి బాధ్యత వహించి, విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చి పట్టుదలతో చదివినట్లయితే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. అలాగే చినమేరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే ఘనంగా జరిగింది తల్లిదండ్రులకు విద్యార్థినులు కోలాటంతో పాఠశాలకు ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు రవణమ్మ పాఠశాల కళాశాలల చైర్మన్లు బోధన బోధనేతర సిబ్బంది అధికసంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యా ప్రమాణాలే లక్ష్యం

**పాఠశాలల్లో పండుగ వాతావరణం**

**ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పిటిజి), గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్%--%టీచర్స్ 3.0 సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో ఏకకాలంలో తల్లిదండ్రులు%--%ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయనీ, పాఠశాలలు అంతటా పండగ వాతావరణం నెలకొన్నదని ఎమ్మెల్యే అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఒకే వేదికపై పరస్పరం మాట్లాడుకునే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ పిల్లల ప్రతిభ, ప్రవర్తన, విద్యాబోధన, పాఠశాల ప్రగతి వంటి అంశాలపై తల్లిదండ్రులు ఆసక్తి చూపించి నెలలో ఒకసారి పాఠశాలకు వచ్చి ప్రగతి నివేదిక తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా తప్పనిసరిగా ఆడాలని విద్యార్థులకు సూచించారు. తర్వాత విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఫేర్ మోడళ్ళు, చిత్రాలు, చిత్రలేఖన ప్రదర్శనలు సందర్శించిన ఎమ్మెల్యే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ?, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జియ్యమ్మవలస మండల కన్వీనర్ జోగి భుజంగరావు, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్, నాయకులు చిన్న రాజేష్, నాగమణి, మంజువాణి, కార్తికేయ, వెంకటరావు, పిటిజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవతి, కళాశాల ప్రిన్సిపాల్ భారతి, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పెద్ద

## విద్యాలయాలలో అట్టహాసంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు

**విద్యార్థుల తల్లితండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలతో పండగ వాతావరణాన్ని సంతరించుకున్న విద్యాలయాలు**

**జడ్పిటిసి పోతురాజు బాలయ్య, కూటమి పార్టీలకు చెందిన నాయకులు**

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ప్రతి విద్యాలయం వద్ద శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా నిర్వహించ బడిన ఈ సమావేశాలలో ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు, విద్యార్థుల భవిష్యత్, విద్య పురోగతిపై చర్చించేందుకు ఈ సమావేశాలను విస్తృతంగా ఏర్పాటుచేశారు. చింతపల్లి కేంద్రంగా జిల్లా పరిషత్ హైస్కూల్, బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాల, సిఏహెచ్ ఆశ్రమ పాఠశాల, జాజులపాలెం ఆశ్రమ పాఠశాల, లమ్మసింగి, వంగసార, రింతాడ తదితర ఆశ్రమ వసతి గృహ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరుగగా తల్లిదండ్రులు నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రతి పాఠశాలలో విద్యార్థుల విద్యా స్థాయి, హాజరు, ప్రవర్తన, చదువు పట్ల ఆసక్తి, భవిష్యత్ లక్ష్యాల ఏర్పాటు వంటి అంశాలపై ఉపాధ్యాయులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులు పిల్లల చదువుపై మరింత దృష్టి పెట్టేందుకు, ఇంటి వద్ద అధ్యయనం అలవాటు చేయించేందుకు తమ వంతు కృషి చేస్తామని మాట్లాడారు. విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాల-తల్లితండ్రుల సమన్వయం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తేవడానికి నిర్వహిస్తున్న వివిధ పోటీలు, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజిటల్ క్లాస్‌రూమ్, మిడ్‌డే మీల్స్, స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ వంటి అంశాలపై కూడా ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. చాలా మంది తల్లిదండ్రులు విద్యార్థుల మార్కులు, వ్యక్తిత్వం, ప్రవర్తన పై ఉపాధ్యాయులతో వ్యక్తిగతంగా చర్చించారు. తమ పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో పాఠశాలలు ఎంతో గొప్ప పాత్ర పోషిస్తున్నాయని తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. పాఠశాల అభివృద్ధి, హాజరు శాతం పెంపు, పాఠశాల పరిశుభ్రత, శిక్షణ వాతావరణం మరింత బలోపేతం చేయడంపై సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు స్వాగత గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా సభ ఆద్యంతం హర్షాతిరేకంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమన్వయం కలగలిపి చింతపల్లి మండలంలోని ప్రభుత్వ విద్య రంగంలో మరో సానుకూల ముందడుగుగా ఈ సమావేశాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, తెలుగుదేశం పార్టీ నేతలు వల్లంగి లక్ష్మణరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బేతాలుడు, ఈశ్వరమ్మ, అప్పారావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, దూరి రామకృష్ణ?, అర్జున్, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి కోపరేటివ్ సొసైటీ సేవలు రైతులు వినియోగించుకోవాలి

**సొసైటీ చైర్మన్ అబ్బాయినాయుడు**

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సొసైటీ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు అన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘంలో చైర్మన్ అబ్బాయి నాయుడు ఆదేశాల మేరకు చింతపల్లి, పాడేరు బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, సూపర్వైజర్ సురేష్ కుమార్ లు పలువురు రైతులకు రుణాలు మంజూరు చేశారు. అర్హత కలిగిన ప్రతి రైతు కోపరేటివ్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ సీఈవో కే రవి తెలిపారు. పాత బకాయి కట్టవలసిన బాధ్యత రుణాలు తీసుకున్న ప్రతి రైతుపై ఉందని, వాటిని చెల్లించి నూతన రుణాలు తీసుకునేందుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా చైర్మన్ సూచించారు. రుణాలు చెల్లించిన రైతులకు ఈ సందర్భంగా నూతన రుణాలు మంజూరు చేయటం జరిగిందని రైతులకు వివరణ ఇచ్చారు. ప్రతి రైతు బాధ్యతగా కో-ఆపరేట్ బ్యాంకు సొసైటీలో నిబంధనల ప్రకారంగా రెన్యువల్ చేయించుకొని ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు పొందాలని రైతులకు సూచించడంతోపాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు చేతుల మీదుగా రైతులకు నూతన రుణాలు అందజేశారు.

## వీరవరం పంచాయతీని ఎంపీడీవో కుమార్ సందర్శన

విశాలాంధ్ర-అడ్డతీగల: శుక్రవారం అడ్డతీగల మండలం వీరవరం గ్రామం పంచాయతీని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. వీరవరం గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు . గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ను ప్రతి ఇంటిని సందర్శించి, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించి, ప్రతిరోజూ ఇంటింటికి చెత్త సేకరించు ట్రై సైకిల్ యందు వేయవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సిఆర్‌పి కి తెలియజేసారు. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. షెడ్డు యందు నేమ్ బోర్డు, ఫెన్సింగ్, విద్యుత్ మరియు నీటి సరుపాయాలు లేవు. సంబంధిత పనులు వెంటనే వీరవరం గ్రామ పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధులతో పనిని చేపట్టి 15 రోజులలో పూర్తి చేయవలసినదిగా సంబంధిత కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు . గ్రామంలో ఉన్నవాటర్ ట్యాంక్ ప్రతి రోజు క్లోరినేషన్ చేయాలి, 15 రోజులకు ఒక సారి ట్యాంకు ను శుభ్రం చేయించాలి, శుభ్రం చేయించిన రోజు తేదీ ట్యాంకు యందు నమోదు చెయ్యాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వీరవరం పంచాయతీ దబ్బాపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు, ఉపాధిశ్రామికులకు రోజుకు 307 రూపాయలు రావడానికి అవసరమైన కొలతలను ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తెలియజేశారు. అసంఘటిత శ్రామికులకు5 సంవత్సరములకు 110 రూపాయలు చెల్లించి బీమా చేసుకోవాలని ఎంపీడీవో శ్రామికులకు తెలియజేశారు.